విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, ఏప్రిల్ 2024

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, సర్వీస్ ఓటర్లపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీపీఓ ప్రభాకర్ రావు హాజరయ్యారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ అనేది ఒక కీలకమైన ప్రక్రియ అని అన్నారు. ఉద్యోగస్తులు వేరే వేరే చోట పనిచేస్తుంటారని, మే 13వ తేదీన పోలింగ్ డే రోజు ఉద్యోగులు వారి పేరు ఏ పోలింగ్ స్టేషన్లో ఉన్నదో అక్కడ వెళ్లి ఓటు వినియోగించలేకపోవడం వల్ల ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియపై అవగాహన ఎక్కువగా లేకపోవడం వల్ల ఫలానా వారు ఓటు హక్కు వినియోగించుకోలేదు, వారికి సరిగా సౌకర్యాలు కల్పించలేదు అని అపోహలు వచ్చే అవకాశం ఉంటుందని, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఫామ్ 12డి హెూమ్ ఓటింగ్ వారు వారి ఆప్షన్ ఇవ్వడానికి మంగళవారం చివరి రోజు అన్నారు. పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ కు సంబంధించి ఎలాంటి సందేహం ఉన్న జిల్లా, అసెంబ్లీ స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లకి ఫోన్ చేసి ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. హెూమ్ ఓటర్లు 85+ పిడబ్లుడి, ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్లు , ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 85 ఏళ్ల పైబడిన ఓటర్లు 9,828 మంది ఉన్నారని, అందులో 611 మంది హెూం ఓటింగ్ ను ఎంచుకున్నారన్నారు. పిడబ్లుడి ఓటర్లు 26,097 మంది ఉండగా, 693 మంది హెూం ఓటింగ్ ను ఎంపిక చేసుకున్నారన్నారు. అలాగే జిల్లాలో సర్వీస్ ఓటర్లు 2,115 మంది ఉన్నారన్నారు.

అట్టహాసంగా సీపీఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్ నామినేషన్

- కదంతొక్కిన కామ్రేడ్స్

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : అట్టహాసంగా సీపీఐ అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ నామినేషన్ కార్యక్రమం జరిగింది. మండు టెండను సైతం లెక్కచేయకుండా అనంత నగరం లోని క్రిష్ణకళామందిరము నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ప్రచార రథం ముందు భాగంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఓబులేసు, రాంభూపాల్ అభ్యర్థి జాఫర్ ప్రచార రథంపైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ కళాకారులు, యువకులు కేరింతలు కొడుతూ సీపీఐ జిందాబాద్ అవినీతి పార్టీలను ఓడించాలని నినాదాలు చేస్తూ ఉర్రూతలూగించారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నాక రాజ్యాంగ నిర్మాణ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఓబులేసు, జగదీష్ అభ్యర్థి జాఫర్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేశారు. దారి పొడవునా కళాకారులు ప్రదర్శనలు చేస్తూ కార్య కర్తల చేతుల్లో పార్టీకి చెందిన కంకి కొడవలి గుర్తువున్న గొడుగులు బాగా ఆకట్టుకున్నాయి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కేరామకృష్ణ మాట్లాడుతూ... పది సంవత్సరాల కాలంలో అంబానీలు,ఆదాని కార్పొరేట్లకు పెంచి పోషిస్తూ సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఈ దేశాన్ని పేదరికాన్ని పెంచి పోషిస్తున్నాడు అన్నారు. దేశంలో కోట్ల మంది ముస్లిం, క్రైస్త వులకు వ్యతిరేకంగా విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ జాఫర్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలన్నారు. అనంత పురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పాల మల్లి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి శైలజనాథ్ మాట్లాడుతూ... దేశం ఇవన్నీ కూడా బిజెపి తాబేదార్ల చేతిలో చిక్కుకొని విలవిల ఆడుతు న్నాయి అన్నారు. మతాల మధ్య కులాల మధ్య చిచ్చుపెడుతున్నారన్నారు. ఇసుక, ఇతర మాఫియా ద్వారా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. వామపక్ష పార్టీ కార్యకర్తలు చేస్తున్న పోరాటమే ఈ రోజున పేదవాడు ధైర్యంగా ఉండగలుగుతున్నారన్నారు. ఇండియా కూటమితోనే ఆంధ్ర రాష్ట్ర అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పాలమల్లి తమ ఓటు ద్వారా గెలిపించాలని కోరారు. సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సి.జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అన్నివిధాలా మోసం చేసిం దన్నారు. ఎన్డీఏ కూటమిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, అనంత నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, టినారాయణస్వామి, జి.సంతోష్‌కుమార్, నాగరాజు, సహాయ కార్యదర్శులు అలిపిర, రమణ, మైనారిటీ సిపిఐ నగర ప్రధాన కార్యదర్శి ఖాజ హుస్సేన్, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి పి.నారాయణ స్వామి, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి.రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు రాజేష్ గౌడ్ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి జాన్సన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, జిల్లా అధ్యక్షులు రమణయ్య జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌నాయక్ వంశి నగర అధ్య క్షులు మంజునాథ్, నాయకులు హరి విశ్వకార్తిక్, వంశి బాషా, జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారా యణస్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఓబులేసు, జగదీష్, సిపిఎం కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు కేశవరెడ్డి లింగమయ్యా రామకృష్ణ, కత్తి నారాయణస్వామి, అల్లిపిరా పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చూసి వైసీపీకి పట్టం కట్టండి

ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని.. తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఉరవ కొండ వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. విడపనకల్లు మండలం కడదర బెంచి గ్రామాల్లో మంగళవారం విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్ షో లో ఆయన మాట్లాడుతూ ఒకవైపు సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సుపరిపాలన అందిస్తుంటే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కై దోచుకోవడానికి చూస్తున్నాయని మండిపడ్డారు. వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకే ప్రజల కష్టాలు తొలగాయని వివరించారు. 3.లక్షల 70 వేల కోట్ల రూపా యలు ప్రజల అకౌంట్లలో నేరుగా జమ చేసారని చెప్పారు సీఎం జగన్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, అనేక గ్రామాలకు రోడ్లు నిర్మించామని చెప్పారు. మీకు మంచి జరిగివుంటేనే ఓటు వేయాలని, అడిగిన ఏకైక నాయకులు దేశంలోనే జగన్ ఒక్కరే అన్నారు.

వామపక్షాల మద్దతుతో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

-ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిఆంధ్ర శంకరయ్య

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాల మద్దతుతో రాప్తాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్ (ఆది ఆంధ్ర) ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్, వామపక్ష పార్టీల శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఇండియా కూటమి తరపున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా పేరున్న రాప్తాడు నియోజకవర్గం ఇండియా కూటమి తరపున జనరల్ స్థానంలో ఎస్సీ కేటగిరికి చెందిన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి రఘువీరా రెడ్డికి కొప్పుల రాజుకు ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అణగారిన వర్గాల పట్ల విధేయత కృతజ్ఞతతో ఉందన్నారు. ఏపీలో ఏ పార్టీ కూడా ఇలాంటి అవకాశం కల్పించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీని చూసి ఇతర పార్టీలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని తమ మేనిఫెస్టో పై ఆదరణ చూపుతున్నారన్నారు. సీఎంగా వైఎస్సార్ ప్రజల కోసం చేసిన సేవల పంథాలోనే భవిష్యత్తులో కూడా వైయస్ షర్మిల మంచి చేస్తారని ఆశించారు. షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. సీపీఐ, సీపీఎంతో పాటు ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. సీపీఐ, సీపీఎం నాయకులు ఆర్.రవీంద్ర, రామాంజనే యులు మాట్లాడుతూ పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి కులాలు, మతాల పేరుతో రెచ్చగొడుతూ విభజించు పాలించు అనే నినాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్నారు. అణగారిన వర్గాలను వర్గాలను అణచివేస్తూ పైశాచిక ఆనందం పొందుతోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం ఎంపీ అభ్యర్థి సమద్ షహీన్, సీనియర్ నాయకులు కాంతిజాన్ వెస్లీ, సాకే సాయికుమార్, సీపీఐ చలపతి, వెంకటరాముడు, చిన్న వెంకటరాముడు, ఎం.శివయ్య, సిపిఎం పోతులయ్య పాల్గొన్నారు.

ఉరవకొండలో ఏడు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి మంగళవారం ఏడుగురు అభ్యర్థులు నామి నేషన్లు దాఖలు చేశారు. ఎర్రన్న గారి రామాంజనేయులు జైయ్ భారత్ నేషనల్ పార్టీ, కేబి చిన్నక్క ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ, కేబి మోహన్ దాస్, మొలక బాల రామాంజనేయులు స్వతం త్ర అభ్యర్థులుగా, తిప్పేస్వామి బహుజన సమాజ్ పార్టీ, వై.విశ్వేశ్వరరెడ్డి, వైప్రణయ్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ తరఫున నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్‌కు అందజేశారు.

కొనసాగిన నామినేషన్ల పర్వం

విశాలాంధ్ర-రాప్తాడు: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయడానికి మంగళవారం 8 మంది నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామానికి చెందిన ఆది ఆంధ్ర శంకరయ్య, వైసీపీ తరఫున ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన టి. శైలజ, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తరఫున చిత్రా ఆది ఒక సెట్టు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామానికి చెందిన పోతుల నాగరాజు, రాప్తాడు మండల కేంద్రానికి చెందిన మాస్లుకోసే రామాంజనేయులు, గాండ్లపర్తి గ్రామానికి చెందిన రఘురామయ్య, చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల చెందిన సానే ఉమారాణి, మేడాపురం గ్రామానికి చెందిన కుంసల కిషోర్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి వసంతబాబు తెలిపారు.

శింగనమలలో ఒకేరోజు ఐదు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. 1) బహుజన సమాజ్ పార్టీ నుండి కుందనం గౌతమి, 2) తెలుగుదేశం పార్టీ నుండి రెండోసారి నామినేషన్ దాఖలు చేస్తున్న బండారు శ్రావణి శ్రీ, 3) తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుండి యాట వెంకట సుబ్బన్న, 4) ఇండిపెండెంట్ అభ్యర్థిగా కే ఓబులేసు, 5) ఇండిపెండెంట్ అభ్యర్థిగా బాల నరసింహులు ఓకే రోజే మొత్తం ఐదు మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని, శింగనమల నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను, శింగనమల మండల తహసిల్దార్ శోభన్ బాబులు తెలిపారు.

జనసంద్రంలా ఎమ్మెల్యే ఈరలకప్ప నామినేషన్...

విశాలాంధ్ర-మడకశిర : సాధారణంగా ఎమ్మెల్యే అభ్యర్థి అంటే కోట్లకు పడుగెత్తిన వారై ఉంటారు. అయితే అతనికి కోట్లకు విలువ చేసే ఆస్తులు లేవు.లక్షలు విలువచేసే కార్లు లేవు. అంతెందుకు నివసించడానికి సరిపడే సొంత ఇల్లు కూడా లేదు. ఇలాంటి వ్యక్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తారా అనే ఆశ్చర్యం కలుగక మానదు. అతనెవరో కాదు ఉపాధి హామీ కూలి ఈరలకప్ప. ప్రస్తుతం ఈ పేరు రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యి చాలా ఫేమస్ అయ్యారు.మొదట్లో ఈరలక్కప్పకు టికెట్ ఇస్తే పేదవాడు ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తాడని చాలా మంది నాయకులు అభిప్రాయపడ్డారు. ఆ అభిప్రాయం తప్పని మంగళవారం రుజువైంది. మడకశిర పట్టణంలో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ఎల్ ఈరలకప్ప చేపట్టిన నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చారు. పైసా కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో ఉన్న ఈరలకప్ప నామినే షన్‌కు కార్యకర్తలు నాయకులు పోటీపడి తరలి వచ్చి ఇసుకేస్తే రాలనంత జనం మడకశిర ప్రాంతాన్ని వైకాపా జెండాలతో నింపేశారు. కార్యకర్తలు ఉత్సాహంతో గంతులు వేశారు. కార్యకర్తలతో ఈరలకప్ప మాట్లాడుతూ మీరు నాపై చూపిస్తున్న అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానని మడకశిర నియోజకవర్గం అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని కార్యకర్తలకు మాట ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన సంక్షేమ పాలనే నన్ను గెలిపిస్తుందన్నారు. అనంతరం ఈరలకప్ప తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నర్సెగౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, కుంచటిగా ఒక్కలిగా చైర్పర్సన్ నలిని, ఎన్నికల ఇంచార్జి అనంతరాజు, నాయకులు వైసీగోవర్ధన్ రెడ్డి,జిబి శివకుమార్, రవిశేఖర్ రెడ్డి,వాగేష్ పాల్గొన్నారు

మాయల మరాఠి చంద్రబాబు మాటలు నమ్మకండి...

శంకర నారాయణ వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల: గార్లదిన్నెలో వైసిపి అభ్యర్థుల ముమ్మర ఎన్నికల ప్రచారం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండని శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండల కేంద్రంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో వై ఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య , జిల్లా జడ్పీ చైర్మెన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ గార్లదిన్నె నారాయణ రెడ్డి ,యువ నాయకుడు నరేందర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు, శంకర నారాయణ మాట్లాడుతూ మాయల మరాఠీ చంద్రబాబు మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. అధికారం చేజిక్కించుకోవడానికి వెయ్యి అబద్దాలు అడడానికి కూడా టిడిపి నాయకులు సిద్ధంగా వున్నారని విమర్శించారు. మాట తప్పని మడమ తిప్పని జగనన్న బాటలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా..

బండారు శ్రావణి శ్రీ...

విశాలాంధ్ర-శింగనమల: బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా శింగనమల నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు ముంటిమడుగు కేశవరెడ్డి కె.రామలింగారెడ్డి పర్వతనేని శ్రీధర్ బాబు అశోక్ బాబులు సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం..

ముఖ్యఅతిథిగా గుమ్మనూరు జయరాం అంబికా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-పామిడి : గుంతకల్లు పట్టణ సాయి కృష్ణ హాస్పిటల్ నందు ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజక వర్గం కూటమి అభ్యర్థి మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ నేను గుంతకల్ నియోజకవర్గంలోకి అడుగుపెట్టినప్పటి నుంచి వైసీపీ నాయకులు నా పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు నేను వస్తే భూకబ్జాలు చేస్తానని అక్రమ మద్యం అమ్మిస్తానని, వ్యాపారస్తుల నుండి చందాలు వసూలు చేస్తానని నోటికి వచ్చిన తప్పుడు ప్రచారాలు వైసిపి నాయకులు చేస్తున్నారు. మీరు దీనిని ఎవ్వరూ నమ్మాల్సిన అవసరం లేదు ఎందుకంటే నేను రాజకీయాలలో మొదటి ఎమ్మెల్యే గా 2000 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాను తర్వాత 40 వేల కోట్ల మెజారిటీతో కూడా గెలిచాను నేను అక్రమంగా ఇలాంటి పనులన్నీ చేసి ఉంటే 40000 మెజార్టీ వరకు వచ్చేవాడినా అని అడుగుతున్నా ఇప్పుడు గుంతకల్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే వెంకట్రాం రెడ్డి గారికి భయం పట్టుకుంది ఎందుకంటే జనాల్లో తనకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు మీరు దాన్ని ఎవరు నమ్మకండి. నేను మీకు ఎప్పుడూ ఒక అన్నలా తమ్ముడిలా కొడుకులా ఉండి హామీ ఇస్తున్నాను కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి గుంతకల్లు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించి మీకు చూపిస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమం లో గుమ్మనూరు నారాయణ స్వామి,డాక్టర్ హిమబిందు, డాక్టర్ వెంకటేష్, వంకదారు వెంకటకృష్ణ, చంద్రమహేష్, కృపాకర్, భరత్, చెన్నకేశవులు, లోకేంద్రనాథ్, నాగరాజు, ఆర్యవైశ్య సంఘా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

నేడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నామినేషన్...

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ తరపున పోటీ చేసేందుకు బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు. నీ మేరకు పార్టీ కార్యాలయ వర్గాలు మంగళవారం సాయంత్రం తెలిపాయి. ఎమ్మెల్యే సొంత గ్రామమైన ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామం నుంచి బయలుదేరి సనప, బి.యాలేరు, రుద్రంపేట బైపాస్ మీదుగా వచ్చి రాప్తాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (తహశీల్దార్) కార్యాలయంలో ఉదయం 10:30 గం.లకు నామినేషన్ దాఖలు వేస్తారన్నారు . నామినేషన్ అనంతరం రాప్తాడు ఆటోనగర్ వద్ద భారీ జన సందోహం మధ్యన బహిరంగ సభ జరుగుతుందన్నారు.

కాలువ నామినేషన్‌కు తరలిరండి...

విశాలాంధ్ర-రాయదుర్గం : కాలువ శ్రీనివాసులు నామినేషన్ కు నిరుద్యోగ యువత భారీఎత్తున తరలిరావాలని స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ బి నాదల్ నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు యువతకు కార్యకర్తలకు నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 10 గంటలకు రాయదుర్గం శాంతినగర్ బన్నీ మహంకాళి అమ్మవారి దేవస్థానం జమ్మి చెట్టు నుండి రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు నామినేషం కార్యక్రమానికి ఐదు మండలాల నుండి తరలిరావాలని కోరారు.

పది ఫలితాల్లో జ్యోతి పాఠశాల ప్రతిభ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. వజ్ర కరూర్ మండలం చాబాల గ్రామానికి చెందిన ఇస్రాత్ భాను 583 మార్కులను సాధించింది అలాగే హేమంత్‌కుమార్ 577, రోహిత్ నాయక్ 573 అత్యధిక మార్కులను సాధించి. పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ అభినందనలు తెలియజేశారు.

పరిటాల సునీతకు బీ.ఫామ్..

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆ పార్టీ అధినేత, విజయనగరం జిల్లా ఎస్.కోట పర్యటనలో ఉన్న నారా చంద్రబాబునాయుడు నుంచి బీ.ఫామ్ అందుకున్నారు. ఈసారి రాప్తాడులో టీడీపీ చరిత్రలో నిలిచి పోయేలా తమ గెలుపు ఉంటుందని పరిటాల సునీత అన్నారు.

రాప్తాడులో వైసీపీ పూర్తిగా ఖాళీ ..

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: రాప్తాడు నియోజకవర్గంలో ఒకప్పుడు వైసీపీ ఉందని చెప్పుకునే రోజులు వస్తాయని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. కనగానపల్లి మండలం మామిళ్లపల్లి వైసీపీ ఎంపిటిసి పెద్దప్పయ్య, ఓబిరెడ్డి వారి అనుచరులు మంగళవారం టీడీపీలో చేరారు. అలాగే బద్దలాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పూజారి చంద్రశేఖర్, జింకల నాగరాజు, జింకల రాజు, కర్తనపర్తి రాధ, బడాల పెదయ్య, బడాల హనుమంతు, కొండపల్లి శేఖర్, గొల్ల మాదన్న, కుంటిమద్ది రామయ్య అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీలో చేరారు. ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన దొడ్డే పెద్దన్న దొడ్డే ఆనంద్, దొడ్డే మురళి పరిటాల సిద్దార్థ సమక్షంలో టిడిపిలో చేరారు.

నామినేషన్ల కార్యక్రమానికి తరలిరండి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : నేడు అనంతపురం పార్లమెంట్ సభ్యులుగా అనంతపురంలో శంకర్ నారాయణ నామినేషన్ వేస్తున్నారని మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నియోజకవర్గం నుండి శాసన సభ్యులుగా పోటీ చేసేందుకు ఈ నెల25వ తేదీన నామినేషన్ వేయబోతున్నారని, కార్యక్రమానికి గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి నామినేషన్.

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తహసిల్దార్ కార్యా లయం వద్ద మం గళవారం జై భీమ్ రావు భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వీర నాగరాజు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ రాంభూపాల్ రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. తమ పార్టీ పేద ప్రజల పక్షపాతి అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంలో గురుకుల పాఠశాల ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిరుద్యోగులకు తాడ˚పత్రి ప్రాంతంలోని పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించడానికి తమ పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. జై భీమ్ రావు భారత్ పార్టీ నాయ కులు శివ, రమేష్, శీను, హబీబు, ధన పాల్గొన్నారు.

రమణీయ..రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గ కేంద్రం శింగనమలలో రాము లోరి కళ్యాణోత్సవం సోమ వారం రాత్రి కన్నుల పండు గగా రమణీయంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపడింతుల మంత్రోచ్ఛారణ నడుమ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఒంటిమిట్ట తరహాలో శింగన మలలో సీతారాముల కళ్యాణం జరిగిందని, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు హాజరై కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.

హిందూపురం ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి పార్థసారథికి గిరిజన నాయకులు సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం సంబంధించిన గిరిజన నాయకులు హరిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథికి తమ మద్దతు ఉంటుందని బిజెపి జనసేన తెదేపా కూటమి వల్లనే గిరిజనులకు మేలు జరుగుతుందని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడునీ ముఖ్యమంత్రి చేసుకోవడంలో గిరిజన పాత్ర ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నామని ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని గత ఐదు సంవత్సరాలలో గిరిజనలకు జరిగిన మేలు ఏమీ లేదని కావున ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో, రంజిత్ నాయక్ ,కిరణ్ నాయక్, ప్రశాంత్ నాయక్, శివ ,తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, ఏప్రిల్ 2024

మూడోసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగన అశ్వర్థ నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముచ్చటగా మూడవసారి కాంగ్రెస్ పార్టీ నుండి పట్టణానికి చెందిన చేనేత వర్గీయుడు, స్థానికుడు, బిసి సామాజిక వ్యక్తి, రంగన అశ్వత్థ నారా యణను ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కే.సి.వేణు గోపాల్ అధికార పూర్వకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రంగన అశ్వత్థ నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కు, ఏఐసీసీ జనరల్ కార్యదర్శి కే సి వేణుగోపాల్ కు, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డికి, ఏపీ సీసీ అధ్యక్షురాలు షర్మిలాకు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. నేను ధర్మవరంలో మూడవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవడం జరిగిందని, పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలవడానికి తన వంతు కృషి చేస్తూ, అందరి సహాయ సహకారాలతో ముందుకు వెళతానని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రంగన్న అశ్వత్థ నారాయణకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

రంగన అశ్వత్థ నారాయణ

కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి..

అభివృద్ధికి దోహదపడండి..

విశాలాంధ్ర-బుక్కపట్నం : రానున్న సార్వత్రిక కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రాయన పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా పైన తొలి సంతకం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈఎస్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు వాసుదేవ రెడ్డి, బాబు, సంతోష్ రెడ్డి, శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి, సిపిఎం సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు..

హిందూపురం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పరిపూర్ణానంద స్వామి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం స్వామి పరిపూర్ణానంద నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అభిషేక్ కుమార్‌కు అందజేశారు.

కందికుంటను గెలిపించండి ..

విశాలాంధ్ర-కదిరి : త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను గెలిపించా లని ఆయన సతీమని కందికుంట యశోదదేవి కోరారు. మంగళవారం 33వ వార్డు లో వృద్ధులు, మహిళలను అప్యాయంగా పలకరిస్తూ టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్, భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. గడిచిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో వైసీపీ పార్టీ ఇచ్చిన హామీలు ఏ మాత్రం నెరవేర్చలేదో అడిగి తెలుసుకొన్నారు.

బీజేపీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ నామినేషన్ ...

విశాలాంధ్ర-ధర్మవరం: ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ భారీ ర్యాలీతో పట్టణంలోని శివా నగర్ నుంచి ఆర్డీఓ కార్యా లయం వరకు వేలాదిమంది నాయకులు కార్యకర్తలు ముఖ్య అతిథుల నడుమ నామినేషన్ పర్వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి విజయ్‌కుమార్ సింగ్, సినీయాక్టర్ సాయి కుమార్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయ కులు గిర్రాజు నగేష్, జయశ్రీ, సామాజికవేత్త గద్దం రాజగోపాల్, కోటి సూర్య ప్రకాష్‌తో పాటు వేలాదిమంది ఎండను లెక్కచేయకుండా నామి నేషన్‌లో పాల్గొన్నారు. టపాసులు పేలుస్తూ ర్యాలీగా పేరు బజారు మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేశారు. అనం తరం కేంద్ర మంత్రి విజయ్ కుమార్‌సింగ్, సినీ యాక్టర్ సాయి కుమార్ మాట్లాడుతూ సత్యకుమార్ యాదవును ఆశీర్వదిస్తే ధర్మవరం అభివృద్ధి బాటలో నిరంతరం ఉంటుందని తెలియజేశారు.

ఐదవ రోజు మూడు నామినేషన్లు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలోని నామి నేషన్ కేంద్రంలో ఐదవ రోజు ధర్మవరం పట్టణానికి చెందిన బిల్లే నరేంద్ర ఇండిపెండెంట్‌గా ఒకరు, బీజేపీ అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్, నవరత్నం పార్టీకు చెందిన షేక్ అయాజ్ నామినేషన్లు వేశామని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నామినేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో నామినేషన్ స్వీకరించబడదని తెలి పారు. నామినేషన్లు నాలుగు సెట్లు వేయవచ్చునని తెలిపారు. 26న నామినేషన్ పరిశీలన, 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు.

బలిజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం..

పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం అధికారంలోకి వస్తే బలిజలను అన్ని విధాలు గా ఆదుకుంటామని సవి తమ్మ పేర్కొన్నారు. మంగళ వారం బలిజలు ఏర్పాటు చేసిన గోరంట్ల మండల బలిజ ఆత్మీయ సదస్సు సమా వేశానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, చరిత్ర పరిశోధకుడు మైన స్వామి, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, బెంగళూరు ఐటి ఫోరం సభ్యులు బాలాజీ రాయల్, డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు. తొలుత శ్రీ కృష్ణదేవరాయలు చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాలు మొదలుపెట్టారు. ఆమె మాట్లాడుతూ గతంలో మా తండ్రిగారి హయాంలో మాకు పెద్దదిక్కుగా బలిజలే ఉండి మా కుటుంబాన్ని కాపాడారని తెలిపారు. తెలుగుదేశం హయాంలోనే బలిజల అభివృద్ధికి చంద్రబాబు నాయుడుఎంతో కృషి చేశారనిఆనాటి నుండినేటి వరకువైసీపీ ప్రభుత్వం బలిజలకు చేసింది ఏమీ లేదని మండలంలోని బలిజల సమస్యలు తీర్చడానికినేనున్నానని భరోసా ఇచ్చారు. మీ ఇంటి ఆడపడుచుగా నన్ను గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను పార్లమెంట్ అభ్యర్థి పార్థసారధి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అర్థిం చారు. కార్యక్రమంలో వేణు గోపాల్ రాయల్, నరేంద్ర రాయల్, మాజీ డీలర్ వెంకటేష్, చిన్నా రాయల్, బాలకృష్ణ,మల్లాపల్లి నారాయణస్వామి, సర్పంచ్ మూర్తి, చందూరి రంగప్ప, టైలర్ రుద్ర, బిజెపి గంగాధర్,పులేర్ కిషోర్, జనసేన నాయకుడు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

పల్లె సింధూరాను ఆశీర్వదించండి

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర- ఓడి చెరువు రూరల్: పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైసిపికి చెందిన సుమారు 150, కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. ఓడి చెరువు మండలం కొండకమర్ల పంచాయతీ లో వైసీపీ యువనేత రాష్ట్ర నాయకుడు ఎద్దుల ప్రమోద్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు,150 కుటుంబాలు మాజీ మంత్రి టిడిపి నేత పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి మాజీ మంత్రితో పాటు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, టిడిపి నాయకుడు రెస్కో మాజీ చైర్మన్ లాయర్ రాజశేఖర్ మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి లు టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లా డుతూ, రాష్ట్రంలో రాష్ట్రంలో టిడిపి గాలి వీస్తోందని ఈ ఎన్నికల్లో టీడీపీ అధికారం లోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. పల్లె సింధూరరెడ్డి హిందూపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథి నీ గెలిపించాలని కోరారు.

మీ బిడ్డగా నున్న ఆశీర్వదించండి..

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్ కాకుడదంటే చంద్రబాబు కు అధికారం ఇవ్వాలని, మీ ఇంటి బిడ్డ గా నన్ను ఆదరించి ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి కూటమి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పుట్టపర్తి మండలం పెద పల్లి పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలబడాలంటే కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ఏపిలో చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రన్న అయితేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు.

ఏపీ అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే ..

విశాలాంధ్ర-నల్లమాడ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్ర బాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్య మని పుట్టపర్తి తెలుగు దేశంతో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి తెలిపారు. మంగళవారం రెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సింధూరాడ్డి భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డితో పాటు రోడ్ షో కార్య క్రమం నిర్వహించారు. వారికి అభిమానులు తప్పెట మేళాలు పూలమళలతో పెద్ద సంఖ్య లో స్వాగం పలికారు. పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి సింధూరారెడ్డి, హిందూ పురం ఎంపి అభ్యర్థి పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

టీడీపీ బలపరిచిన కురుబ అభ్యర్థులకు మా మద్దతు...

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కురువ సంఘం నాయకులు పాత్రికేయుల సమావే శాన్ని ఏర్పాటు చేసి కురుబ సంఘం నాయ కులకు టికెట్లు కేటాయించి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు కురుబ సంఘం మద్దతు తెలుపుతుందని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. నవంబర్ నెలలో కుప్పం నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయించి ఆవిష్కరించి కురబల సమస్యలనువిని వాటి పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కురుబలకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తామని కనకదాస పీఠాన్ని ఏర్పాటు చేయి స్తామని కనకదాస జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికార కంగా నిర్వహించుటకు కృషి చేస్తామని రాయలసీమ జిల్లా లలో కురువలకు రాజకీయంగా ప్రాధాన్యత కలిగిస్తామని అలాగే గొర్రెల కాపరి మరణిస్తే 10 లక్షలు ప్రమాద బీమా కింద చెల్లిస్తామని గొర్రెలు చనిపోతే బీమా చెల్లింపు చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తామని అలాగే గుడికట్ల పూజారులకు జీతభత్యాలు ఇచ్చుటకు అంగీకారం తెలిపారని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గిర్రాజు కాలనీలో గత రెండు రోజుల కిందట మృతి చెందిన చేనేత కార్మికుడు ఉస్మాన్ కుటుంబానికి యునైటెడ్ వీవర్స్ ఫ్రంట్ మహిళా నేత, చేనేత ఐక్యవేదిక కన్వీనర్ ఎస్. జయశ్రీ తనవంతుగా పదివేల రూపాయలను ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించింది. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత నువ్వు నమ్ముకున్న కార్మికులకు గిట్టుబాటు ధర లేకపోవడం, అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవడం నిజంగా బాధాకరమని తెలిపారు. ముస్ముందు చేనేత కార్మికులు ఎవ్వరూ కూడా ఆత్మహత్యలు చేసుకోరాదని, ధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలిపారు.

రూపా జారీ పాఠశాల ప్రతిభ

విశాలాంధ్ర- ధర్మవరం : మండల పరిధిలోని నాగలూరు గ్రామం వద్దగల రూపా రాజా పీసిఎంఆర్ పాఠశాలలో 153 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధిం చారని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో హరిణి 593, గ్రీష్మ 590, శరత్ సాయి 586, రేవంత్ 586, జయసూర్య 585, లేఖన 583, మౌక్షిత 583, రూపేష్ 581, నేహా 581, ఆకాశరెడ్డి 580 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. 550కు పైగా మార్కులను 43 మంది 500 పైన మార్కుల్లో 96 మంది సాధించారని పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రణవ సాయి హై స్కూల్ ఆణిముత్యాలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కాగితాల వీధిలో గల ప్రణవ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నూరు శాతం సాధించడం జరిగిందని కరెస్పాండెంట్ కిషోర్ హెడ్మాస్టర్ ఆదిలక్ష్మి తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులలో టీ. శివ చత్రపతి 470, జె.చందు కుమార్ 463, ఎస్ బాబా ఫక్రుద్దీన్ 409 సాధిం చడం జరిగిందన్నారు. ఆదిలక్ష్మి, కిషోర్, తోటి విద్యార్థులు, తల్లిదం డ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

సమాజ శ్రేయస్సు కోసమే పౌర్ణమి గరుడసేవ..

విశాలాంధ్ర- ధర్మవరం: సమాజ శ్రేయస్సు కొరకే పౌర్ణమి గరుడ సేవను నిర్వహించడం జరుగుతుం దని ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. పట్టణం లోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి గరుడ సేవను దాతలు, భక్తాదులు నడమ అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, భాను ప్రకాష మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన ప్రకారం ఇక్కడ కూడా నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గరుడ సేవకు దాతలుగా బండ్లపల్లి శోభ శ్రీ బండ్లపల్లి వెంకట జయ ప్రకాష్ లు వ్యవహించారు. వారిని ఘనంగా సత్కరించారు. స్వామి వారిని గరుడ సేవలో పట్టణంలోని పురవీధుల్లో రాత్రి వరకు నిర్వహించారు. అన్నమయ్య సేవా మండలి శిష్య బృందం సంకీర్తనలు, మహిళల కోలాటం ఎంతగానో ఆకట్టు కుంది. మాజీ ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య, సభ్యులు పాల్గొన్నారు.

సినీ యాక్టర్ సాయి కుమార్‌కు ఘన స్వాగతం...

విశాలాంధ్ర-ధర్మవరం: సినీ యాక్టర్ సాయి కుమార్‌కు అబి మాన కుటుంబ సభ్యులైన అరిగెల కుటుంబీకులు ఘన స్వాగతం పలికారు. బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ నామినేషన్ సందర్భంగా వారిని తమ రైస్ మిల్ లోని గెస్ట్ హౌస్ కు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారితో కొంతసేపు ముచ్చటించడం జరిగిందని తెలిపారు. తదుపరి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్ర మంలో అరిగెల రమేష్ బాబు, అరిగెల జయప్రకాష్, అరిగెల డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.

చెరువుల్లో మట్టి తరలింపునకు అనుమతి లేదు

విశాలాంధ్ర - అగళి : మండలంలోని చెరువుల్లో మట్టి తరలింపును గత నాలుగు నెలలుగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ప్రభుత్వం కొత్తగా జీఓ ఇచ్చిన తరువాతనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈఇఇ గంగాధర్ తెలిపారు. చెరువుల్లో అక్రమంగా మట్టిని తర లిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో హల్ చల్ చేయడంపై ఇంఛార్జి ఇరిగేషన్ అసి స్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు గంగాధర్ మంగళవారం మండలంలోని మధుడి, ఇనగ లూరు చెరువులను తనిఖీ చేశారు. 4 నెల లుగా ఇరిగేషన్ శాఖ నుంచి జీ.ఓ అనుసా రం మడకశిర నియోజకవర్గంలో మట్టి తోలుకోవడానికి కొత్త జీ.ఓ వచ్చిన తరువాత మాత్రమే పర్మిషన్ ఇస్తామని తెలిపారు.

In The Court of the Senior Civil Judge: Dharmavaram

IP 18/2023

Ramavath Ravi Naik ... Petitioner

And

Y.Pradeep and 5 others ..Respondents

Notice To Respondents No R-1 To R-3

పై కోర్టులో రమావత్ రవినాయక్ తండ్రి లేట్ ఆర్.వెంకటేశ్ నాయక్ నిమ్మల కుంట గ్రామం ధర్మవరం మండలం అను అతను వై.ప్రదీప్ మరియు 5 మంది పైన Provisional Insolvency Act కొరకు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ధర్మవరం నందు కేసు వేసియున్నారు. ఈ కేసులో 1వ ప్రతివాది అయిన ఎరికల ప్రదీప్ తండ్రి ఎరికల రాముడు మేడాపురం గ్రామం 2వ ప్రతివాది అయిన ఎరికల గంగయ్య తండ్రి ఎరికల చిన్న గంగయ్య మేడాపురం గ్రామం

3వ ప్రతివాది అయిన వై.తిరుపాలు తండ్రి ఎరికల గంగన్న ధర్మవరం టౌన్

అను మీకు 01.05.2024న వాయిదా ఉన్నది. కావున ఆరోజు ఉదయం 10:30 గం..లకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గాని వచ్చి మీ వాదనలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరుకాని యెడల మీ పరోక్షమున కేసు తీర్మాణించడం జరుగుతుంది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా 01.05.2024

ఇట్లు
ఎ.క్రిష్ణమోహన్ -అడ్వొకేట్
బిల్లే రవి-అడ్వొకేట్,
ధర్మవరం,శ్రీ సత్యసాయి జిల్లా

వైసీపీని వీడి సొంత గూటికి చేరుకున్న గోరంట్ల సీనియర్ నాయకుడు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని సీని యర్ నాయకులు సుబ్బారెడ్డితో పాటు పలు పంచాయతీలకు చెందిన 100 కుటుం బాలు పెనుకొండ నియోజకవర్గం పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, నియోజకవర్గ పరిశీలకులు నరసింహ రావు సమక్షంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.వారందరికి కండువా కప్పి పార్టీలోకి సాధారంగ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల క్రితం వ్యక్తిగత కారణాలతో తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీ పార్టీలోకి చేరానని, 5 సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేసింది శూన్యమని, రాష్ట్రం మన ప్రాంతం మరింత అభివృద్ధిచెందాలంటే, తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రావాలని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ,అందుకే తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నానని పార్టీ లోకి రావడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, వేణు రాయల్, కురు మాలా జయరాం, ముందలపల్లి కన్నా రెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, ఉత్తమరెడ్డి, మరువపల్లి వెంకట రంగారెడ్డి, కాంగారెడ్డిపల్లి గోవింద్‌రెడ్డి, అశ్వత్ రెడ్డి, మల్లెల ఆచారి, జయశంకర్ రెడ్డి, గోరంట్ల మండల నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి పట్టాలివ్వాల్సిందే... సీపీఐ



విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని బొంతల పల్లి గ్రామ పొలం గ్రామ సర్వేనెంబర్ 183 ఏ 428 సెంట్లు ప్రభుత్వ ప్రభుత్వం భూమి లో ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిందేనని భారత కమ్యూనిస్టు పార్టీ తాసిల్దార్ కార్యాలయం ఎదుట లబ్దిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడం తో చరవాణి ద్వారా వారికి విషయం తెలిపారు. అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు సంవత్సర కాలంగా అనేక దపాలుగా వినతిపత్రాలు ఇచ్చారు. గతంలో ఉన్న తాహసిల్దార్ మధునాయక్ ప్రభుత్వ భూములు సందర్శించి అర్హులైన నిరుపేద లకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పినా ఇంత వరకు న్యాయం చేయలేదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వేమయ్య యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కిష్టప్ప సదరు భూమిని సందర్శించి అర్హులైన నిరుపేదలు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇక్కడే కాపురాలు ఉండమని చెప్పగా అర్హులైన నిరుపేదలు సదరు భూమిని చదును చేసుకుని గుడిసెలు వేసుకునుటకు ప్రయత్నం చేయు చుండగా 22వ తేదీ తాసిల్దార్ సూచనతో పోలీస్ అధికారులు అడ్డుకున్నారని, ఈ విషయంపై తాసిల్దార్ శోభా స్వర్ణమ్మకు వినతిపత్రం ఇవ్వడానికి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వేచి చూసిన ప్పటికీ అధికారులు ఎవరూ లేకపోవడంతో చరవాణి ద్వారా సందేశాలు పంపమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రెడ్డప్ప కౌలు రైతు సంఘం నాయకులు చౌడప్ప రైతు సంఘం నాయకులు కరీముల్లా నాయకులు ఆనంద్ అంజనప్ప రవి అంజి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన నామినేషన్ల పర్వం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాల యంలో మంగళవారం పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తరపున ఆమె భర్త వెంకటేశ్వర రావు, నామినేషన్ల పత్రాలను సబ్ కలెక్టర్ ఆర్వో అపూర్వ భరత్‌కు నామపత్రాలు అందజేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పోలీ సులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

జగన్ దుర్మార్గ పాలనకు ఓటుతో బుద్ధి చెప్పండి...

విశాలాంధ్ర-పుట్టపర్తి : జగన్ దుర్మార్గమైన పాలనకు ఓటుతో బుద్ధి చెప్పి రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తు కోసం కూట మిని గెలిపించాలని టిడిపి పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసారథి పిలుపునిచ్చారు. మంగళవారం సాయి ఆరామం నుంచి ఆ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్‌లో ఆయన నామినేషన్ దాఖలుచేశారు. అనంతరం పార్థ సారథి విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, ఒక హిట్లర్‌లా నియంత పాలన చేశాడని విమర్శించారు. వ్యవస్థలను అస్తవ్యస్తం చేసి తాను మాత్రం అభి వృద్ధి చెందాడన్నారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయలేదని కార్య క్రమంలో పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మ,మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి, పూలనాగరాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 24, ఏప్రిల్ 2024

ఉషశ్రీ చరణ్ నామినేషన్‌కు తరలిరండి

విశాలాంధ్ర-గోరంట్ల: మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ నామినేషన్ కార్యక్రమం ఈనెల 25వ తేదీన గురువారం ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పట్టణ కన్వీనర్ ధనంజ రెడ్డి తో పాటు ఉపసర్పంచ్ రాజారెడ్డి తదితరులు ఇంటింటికి ప్రచార కార్యక్రమంనిర్వహించారు. పట్టణంలోని మూడో వార్డు లో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీని గెలిపించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ అన్న వస్తే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించ డంతో పాటు ప్రజల వద్దకే పాలన అందుతుం దన్నారు. టీడీపీ నాయకులు కార్యకర్తల మాయ మాటలు నమ్మవద్దని కోరారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి

ఎన్నికల ప్రచారంలో బిఎస్ మక్బూల్

హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ ..

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్రం లోని నిరు పేదల కుటుంబాలకు మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతిచ్చి మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఓటర్లను కోరారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని అలీపూర్ తండా, వరిగిరెడ్డి పల్లి, కట్లతండా, వరిగిరెడ్డి పల్లి తండా, కొండమనాయునిపాల్యం, యాకాల చెరువు, వై.కొత్తపల్లి, చిగురుమాను తాండ, చవటతండా, గోల్లోళ్ళ చెరువు, ముత్యాల చెరువు గ్రామాలలో గడప గడపకు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థుల నుండి అవ్వాతాతల వరకూ అన్ని వర్గాల వారికి మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ తీసుక రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు.నవరత్నాల పేరుతో సంక్షేమాభివృద్ధిని అందించి నిరుపేదలకు అండగా నిలబడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు.ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలబడ్డ వాలంటీర్ల సేవలు తిరిగి పొందాలంటే జగనన్న ప్రభుత్వమే రావాలన్నారు.14 సంవత్సరాల అధికారంలో పేదల కోసం పైసా ఖర్చు పెట్టని ప్రతిపక్ష నాయకుడు, నేడు సంపద సృష్టి, 20 లక్షల ఉద్యోగాలంటూ మరో మోసానికి తెరలేపిన చంద్రబాబు బూటకపు మాటలు నమ్మొద్దన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఏ డీ సీ సీ బ్యాంక్ చైర్మన్ శివశంకర్ రెడ్డి, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి భూక్యా రాధాకృష్ణనాయక్, జెసిఎస్ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ కృపాకర్ రెడ్డి, కన్వీనర్ ప్రకాష్, ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, సర్పంచులు రాఘవేంద్ర,సీన నాయక్, విశ్వనాథ్, మణికంఠ నాయక్ ఎంపీటీసీ నరసింహులు , లీగల్ సెల్ జోనల్ ఇంఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

: ఫోన్ చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు తెలపవచ్చు

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సాధారణ ఎన్నికలు -2024 కోసం అనంతపురం కలెక్టరేట్లో జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ కు మరియు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లకు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలపవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకుని ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు తెలియజేయాలన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఫోన్ నంబర్ల వివరాలు. 1. 18004258802 (ఓఆర్) 08554-234122. 2. 18004258803 (ఓఆర్) 08554-239822.

3. 18004258804 (ఓఆర్) 08554-231722.

అసెంబ్లీ నియోజకవర్గాల కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ల వివరాలు :

1. 148 - రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8495252001. 2. 149 - ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8496357846. 3. 150 - గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8552223355. 4. 151 - తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9642338578. 5. 152 - సింగనమల అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8919003100. 6. 153 - అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నంబర్ : 08554 - 230139. 7. 154 - కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 08497 - 220422. 8. 155 - రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం కంట్రోల్ రూమ్ నెంబర్ : 8554291001.

సంక్షేమ సారథిని దీవించండి

- ఇంటింటా వైసీపీ నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ నందు మంగళవారం 13వ వార్డు కౌన్సిలర్లు చంద్రకళ కిష్టప్ప, ఆధ్వర్యంలో చెరువు గేరే, పాత పోస్ట్ ఆఫీస్, ఏరియా ప్రాంతాలలో వైసీపీ నాయకులు గడపగడపకు వెళ్లి రాబోయే ఎన్నికలలో వైసిపి పార్టీని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్‌ను దీవించాలని ప్రచారం నిర్వహించారు. 14వ వార్డు కౌన్సిలర్ సద్దాం, ఆధ్వర్యంలో కుమ్మరదొడ్డి, ఇసుక వంక ప్రాంతాలలో సంక్షేమ సారథిని దీవించండి అంటూ వైసీపీ నాయకులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలి అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, జయశంకర్ రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, తయ్యూబ్, శ్రీరాములు, బాబు, గణేష్, మారుతి, యాసిన్, ఫరూక్, నాయకులు నరసింహ, కొండలరాయుడు, నాయుడు, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జోడి లింగాల సంగమేశ్వర స్వామిరథోత్సవం

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని పుట్ట రూపంతో వెలిసిన జోడలింగాల సంగమేశ్వర స్వామి మడకతేరు, రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం 10:30 గంటలకు ఉపవాసం దీక్షతో మడకతేరు రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు చేకూరుతా యన్న ప్రగాఢ విశ్వాసంతో భక్తులు కూడేరుకు తండోపతండాలుగా రాష్ట్రం నుండి కాక ఉమ్మడి జిల్లా నుండి ఇతర రాష్ట్రాలు అయినా కర్ణాటక, తెలంగాణరాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటుభక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం ఓం నమశ్శివాయ అంటూ భక్తులతో కిక్కిరిసి పోయింది. భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో ఆలయ కమిటీ అధికారి సాకే రమేష్ బాబు, కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ రాముడు, వారి సిబ్బందితోపాటు,ఆలయ కమిటీ చైర్మన్ రామదుర్గం కిష్టప్ప, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పోలీసులు సహకారంతో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విద్యార్థులకు అభినందనలు...

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాలలో అత్యధిక మార్కుల సాధించిన దివ్యభాయ్ 562 వైశాలి 560 రితిక 533 సాధించిన విద్యార్థినిలను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్లత ఆధ్వర్యంలో వారికి అభినందనలు తెలిపారు ,కేక్ కోసి ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కుల సాధించడం అభినందించ తగ్గ విషయం అని ప్రైవేట్ పాఠశాలలకు పోటీపడి మంచి మార్కులు రావడం శుభపరిణామమని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర-కదిరి: ఇటీవల మృతి చెందిన చింతలమ్మ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకొంటామని మాజీ సర్పం చ్ రవికుమార్ రెడ్డి తెలిపారు. నల్లచెరువు మండల పరిధిలోని సానే వారి పల్లికి చెందిన చింతలమ్మ మృతి చెందిన విషయాన్నీ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మక్బూల్ దృష్టికి తీసుకరాగా తక్షణమే వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ రవి కుమార్ రెడ్డి పరామర్శించారు. రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో నరసింహ రెడ్డి, వెంకట రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, రెడ్డిప్పరెడ్డి ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

పార్థుడి నామినేషన్‌కు తరలిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పార్థసారధి నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా మంగళవారం గోరంట్ల మండలంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి దేవా నరసిం హప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ ఎంపీటీసీ నిమ్మల యువ శేఖర్ మండల, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా భారీ జన సమీకరణతో పుట్టపర్తిలో పాల్గొన్నారు. పార్థసారథి నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా అట్టహాసంగా సాగింది.

పది పరీక్షల్లో రాష్ట్రంలోనే 5 స్థానం

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్ : టెన్త్ క్లాస్ పరీక్షల్లో 595 మార్కు లతో రాష్ట్రం లోనే ఐదవ స్థానం సంపాదించుకున్న టీ మైత్రి, పాఠశాలకే కాకుండా రాయ దుర్గానికి తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చింది. మంగళవారం సెయింట్ పాల్స్ పాఠశాలలో, మైత్రి, మహిత, ప్రీతి, హంచస్విని అభినందన సభ నిర్వహించారు. ఎంఈఓ వెంకట్ రమేష్, పాఠశాల కరస్పాంటెడ్ సుగుణ జ్యోతి, ఉపాధ్యాయుల విద్యార్థులు అభినందించారు.

శ్రీధర్ రెడ్డి నామినేషన్ విజయవంతం చేయండి....

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బుధవారం ఎనుములపల్లిలోనే ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ను వేయనున్నందున మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, రావాలని మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కొత్తచెరువు నుండి భారీ ర్యాలీతో వాహనాల్లో తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సుంకులమ్మ దేవిని దర్శించుకున్న విశ్వేశ్వర రెడ్డి ..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవి రథోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారిని ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు అశోక్‌కుమార్, నాగరాజు, శ్రీనివాసులు ఉన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని యల్లనూరు రోడ్డు జయ నగర్ కాలనీ తొమ్మిదవ అడ్డ రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మంగళవారం వైసీపీ జిల్లా మహిళ కార్యదర్శి నూర్ షరీఫా ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుడు పార్వతయ్య ఆంజనేయస్వామికి ఆకు పూజలు, పుష్పాలంకరణ చేశారు. నూర్ షరీఫ్ తన సొంత నిధులతో దర్శనానికి విచ్చేసిన భక్తులకు, కాలనీ ప్రజలకు పానకం, ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్లాట్ల బిజినెస్ మాబు వైసిపి నాయకులు శివ, పవన్, నూర్, అశోక్, నాగవేణి, అశ్విని, బాపనపల్లి మాబు భక్తులు పాల్గొన్నారు.

జీవన శైలిలో రుగ్మతలు నిలువరిద్దాం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జీవన శైలిలో ఎదురవుతున్న రుగ్మతులను నిలువరిం చేందుకు ప్రకృతి అం దించే ఆరోగ్య నియ మాలు, యోగా, శారీ రక దృఢత్వాన్ని పెం పొందించుకోవాలని ఉపకులపతి ఆచార్య జి వి ఎస్ శ్రీనివాస్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య సి శశిధర్ పేర్కొన్నారు. మంగళ వారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆధ్వర్యంలో సవేరా హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్‌వి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ అరుణ క్రాంతి, కోఆర్డినేటర్ జి.మమత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రణాళిక కార్యాచరణ, స్నేహ పూర్వక వాతావరణం, సమయపాలన పాటిస్తే మానసిక ఒత్తిడి నిలువ రించవచ్చని అన్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు..

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండల పరిధిలో గల ఎర్రయ్య గారిపల్లిలో గ్రామస్తులు మంగళవారం జయంతి పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో అనాదిగా వస్తున్న పద్ధతి ప్రకారం శ్రీరామనవమి పండుగ తదనంతరం వచ్చు పౌర్ణమిని జయంతి పౌర్ణమిగా ఆ రోజు గ్రామస్తులు పూజలు నిర్వహిస్తారు.ఈ పౌర్ణమి సందర్భంగా మూడు రోజులపాటు అఖండ దీపారాధన భజన కార్యక్రమాలు గ్రామస్తులు నిర్విరామంగా నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో రామ సంకీర్తనలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం ప్రసాదులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన భక్త బృంద సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ యువకులు ఎంతో ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ అత్యధిక మెజారిటీ తథ్యం

టీడీపీ రాప్తాడు మండల ఇంచార్జి ధర్మవరపు మురళి

విశాలాంధ్ర- రాప్తాడు : ఈ ఎన్నికల్లో టిడిపికి అత్యధిక మెజారిటీ రావడం ఖాయమని మాజీ మంత్రి పరిటాల సునీత ఎమ్మెల్యే అవుతుందని మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని గొందిరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెం టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో టిడిపి నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేశారని భవిష్యత్తులో వైసిపికి, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తామన్నారు. చంద్రబాబును సీఎంగా చేసుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప సర్పంచ్ మిడతల శీనయ్య, ఎంపీటీసీ జాఫర్, బాలకొండ మల్లికార్జున పాల్గొన్నారు.

రథోత్సవంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో మంగళవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగిన మల్లేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీలో 150 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి మండలం బొంతల పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య 150 కుటుంబాలతో కలిసి పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. మంగళవారం పార్టీలో చేరిన వారిలో ఈశ్వరయ్య, ఈశ్వరమ్మ, గంగులప్పా, చంద్రశేఖర్ రామ చంద్ర,నారాయణ,నాగప్ప, కుల్ల యప్ప, వెంకటరామమ్మ, జయమ్మ, కిష్టయ్య, శ్రీను, నాగభూషణ, చెన్నకేశ వులు, సుశీలమ్మ ఉన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గంలో మరోసారి వైసీపీ జెండా ఎగరబోతుం దన్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి : హిందూపురం బిట్స్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న పెనుగొండ, హిందూపూర్, మడకశిర, కదిరి పార్లమెంట్ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తొలుత తాసిల్దార్ శివప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి , ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి శేఖర్ తో కలిసి కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలను భవనంలోని గదులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ సమయంలో హాజరయ్యే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు వసతులు కల్పించాలని సూచిం చారు. నిరంతర విద్యుత్ సరఫరా త్రాగునీటి వసతి, పరిసర ప్రాంతాల్లో కంప చెట్ల తొలగింపు తదితర వాటిని గుర్తించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరి ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత చర్యలతో పాటు బహిరంగ%శీ%గా కిటికీలు తదితర వాటిని ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించి ప్రత్యేక గదిని సిద్ధం చేయాలని సూచించారు. దీనికే సత్వరమే పనులకు చర్యలు తీసుకోవాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే వారందరూ ఖచ్చితంగా తగిన గుర్తింపు కార్డులు కలిగి కౌంటింగ్ కేంద్రానికి రావాల్సి ఉంటుందని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-ఉరవకొండ : విద్యతో ఏదైనా సాధించవచ్చని, నేటి ప్రపంచంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని స్థానిక జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పాఠశాలలో చివరి రోజు అన్యువల్ డేను నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దా ల్సిన బాధ్యత తమపై ఎంతో ఉందన్నారు. చదువు మనిషి ఎదుగుదలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచి ఏకాగ్రతతో విద్యనభ్య సించాలన్నారు. చిన్నతనం నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎన్నో ఆశలు ఆశయాలతో తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రుల యొక్క లక్ష్యాలకు అన ుగుణంగా తాము పని చేస్తామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో తాము అమలు చేసే విద్యా ప్రమాణాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలువేసే విధంగా ఉంటాయన్నారు. నైతిక విలువలతో, క్రమశిక్షణతో కూడిన విద్యను తాము అందిస్తామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు స్వరూప రాణి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

టీడి నాగరాజారెడ్డి ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ పదవికి రాజీనామా వైసీపీ పార్టీలోకి చేరిక

విశాలాంధ్ర-నల్లమాడ: మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టిడి నాగరాజారెడ్డి మంగళవారం తమ నివాస మైన రెడ్డి పల్లి తమ పదవికి రాజీనామా చేసి ఏపి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు లేఖ రాసి పంపినట్లు తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో చేరనున్నట్లు తెలిపారు.

నేడు టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న పయ్యావుల కేశవ్

భారీగా తరలి రావాలని ప్రచారం నిర్వహించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ బుధవారం నామినేషన్ను దాఖలు వేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పయ్యావుల కేశవ్ మొదటిసారిగా 1994, సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ తరఫున నామినేషన్ వేశారు. అనంతరం వరుసగా 1999, 2004, 2009, 2014, 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా నామినేషన్లు వేశారు. తాజాగా 2024 లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ఏడవసారి తెలుగుదేశం పార్టీ తరఫున ఆయన నామినేషన్లను వేయనున్నారు. పయ్యావుల కేశవ్ నాలుగు సార్లు విజయం సాధించగా రెండుసార్లు ఓటమి పొందారు, మరోసారి 2024 జరిగే ఎన్నికలలో బరిలు ఉంటున్నారు.